ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.06.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జస్టిస్ నరసింహారెడ్డి కమీషన్ పక్షపాతంతో వ్యవహరిస్తోందనీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వడమే లక్ష్యం అన్నట్లుగా పని చేస్తోందని BRS అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఆరోపించారు.
2. రాష్ట్రంలో 20 మంది కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఆరోపించారు.
4. భారత రాష్ట్ర సమితి పార్టీ త్వరలో బిజెపిలో విలీనం అవుతుందని రోడ్లు , భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

**KCR**: గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కొనుగోళ్ళపై ఏర్పాటయిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ L. నరసింహారెడ్డి విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వైదొలగాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు విజ్ఞప్తి చేశారు. కమీషన్ తమ విచారణలో నిస్పాక్షపాతంగా వ్యవహరించటం లేదని ఆరోపిస్తూ జస్టిస్ నరసింహారెడ్డిని ఎంక్వయిరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పంద నిర్ణయాలపై వివరణ ఇవ్వాలంటూ ఈనెల 11న చంద్రశేఖర్ రావుకి జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ నోటీసులు జారీ చేసింది. వివరణ కోసం ఈరోజు వరకు గడువు ఇచ్చిన నేపథ్యంలో చంద్రశేఖరరావు కమీషన్ కు రాసిన 12 పేజీ ల లేఖలో ఈ విషయం చెప్పారు. తమ ప్రభుత్వ

హయాంలో విద్యుత్ సరఫరా విషయంలో గణనీయమైన మార్పుల్ని చూపించామని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, రాజకీయ కక్షతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమను అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశంతో కమిటీని ఏర్పాటు చేసిందని ఆరోపించారు. విచారణ పూర్తి కాకముందే, తీర్పు ప్రకటిస్తున్నారని, గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వడమే లక్ష్యం అన్నట్లుగా జస్టిస్ నరసింహారెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. నిష్పాక్షికంగా విచారణ జరగటం లేదని ఆరోపిస్తూ , అలాంటి విచారణకు హాజరైనా ప్రయోజనం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

**PN**

**<u>TRANSFER</u>**: రాష్ట్రంలో 20 మంది కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హన్మకొండ కలెక్టర్ గా ప్రావీణ్య , మహబుబ్ నగర్ విజేయంద్ర , వికారాబాద్ ప్రతీక్ జైన్, నల్గొండ నారాయణరెడ్డి , వనపర్తి ఆదర్శ్ సురభి , సూర్యాపేట్ తేజస్ నంద్ లాల్ , ములుగు దివాకర , ఖమ్మం కలెక్టర్ గా మజమిల్ ఖాన్ , భూపాలపల్లి రాహుల్ శర్మ , కొత్తగూడెం జితేశ్ వి. పాటిల్ , నాగర్ కర్నూల్ కలెక్టర్ గా సంతోష్ , జగిత్యాల సత్యప్రసాద్ , కరీంనగర్ అనురాగ్ జయంతి , నారాయణ పేట సిక్తా పట్నాయక్ నియమితులయ్యారు. పెద్దపల్లి కోయ శ్రీహర్ష, సిరిసిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ నియమితులయ్యారు. మరికొన్ని జిల్లాల్లో కూడా బదిలీలయ్యాయి.

**PN**

**<u>GRADUATION</u>**: యుద్ధంలో విజయం సాధించేందుకు సైబర్ , సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియెగించుకోవాలని కొత్తగా నియమితులైన ఫ్లైయింగ్ ఆఫీసర్స్ ని ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌధరి కోరారు. హైదరాబాద్ సమీపంలోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఈ ఉదయం నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ కు ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌధరి ముఖ్య అతిథిగా హాజరై , క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే కాలంలో ఆధునిక యుద్ధాల్లో భౌతిక దాడులు

కనుమరుగై సైబర్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన ఆఫీసర్స్ అకాడమీలో నేర్చిన విలువలను అలవర్చుకోవాలని , సంస్థ ఉన్నతిని సంరక్షించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. కాగా , ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ విభాగాల్లో 200 మందికి పైగా క్యాడెట్లకు రాష్ట్రపతి ఆదేశాలతో దళంలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఫ్లైట్ క్యాడట్లకు, భారత్ నౌకాదళం, తీరప్రాంత రక్షణ దళం అధికారులకు, శిక్షణ పూర్తి చేసుకున్న మిత్ర దేశాలకి చెందిన అధికారులకు వీఆర్ చౌధరి వింగ్స్ ప్రధానం చేశారు.

MSL

**MAOISTS KILLED**: చత్తీస్ గ ఢ్లోని బస్తా డివిజన్లో ఈరోజు భద్రత దళాలతో జరిగిన ఎదురకాల్పుల్లో కనీసం 8 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రత సిబ్బంది గాయపడ్డారు. ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసులు , జిల్లా రిజర్వ్ గార్డ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కి చెదిన సిబ్బంది సంయుక్త బృందంగా బస్తర్ డివిజన్లోని అంబుజహమాద్ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం అందుకుని గాలింపు జరుపుతుండగా మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపినట్లు అధికారులు తెలియజేశారు. ఈ ఉదయం ప్రారంభమైన ఎదురు కాల్పులు ఇప్పటికీ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారని వారి వద్ద రెండు రైఫిలలు ఒక రాకెట్ లాంచర్ ఇతర ఆయుధ సామాగ్రి లభ్యం అయిందని అధికారులు చెప్పారు. గాయపడ్డ భద్రతా సిబ్బంది పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కడపటి వార్తలు అందసరికి గాలింపు కొనసాగుతోంది

NSD

**ARUNA:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ ... గత రెండు , మూడు రోజులుగా అనేక నేరాలు , ఘోరాలు చోటుచేసుకోవడం శాంతిభద్రతల దుస్థితికి. అద్దం పడుతుందన్నారు. భూ వివాదం

కారణంగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో పట్టపగలు ఓ వ్యక్తిని ఐదారుగురు కలిసి కర్రలతో కొట్టి చంపడం , తనకు ప్రాణహాని ఉందని పది రోజుల ముందే చెప్పినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. జిల్లాలో తమ కార్యకర్తల పైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విచ్చలవిడిగా దాడులు నిర్వహిస్తున్నారని ఆమె ఆరోపించారు.

పిటిసి, మహబూబ్ నగర్

**SUSPENDED:** నారాయణపేట జిల్లా , ఉట్కూరు పోలీస్ సబ్ ఇ న్స్ పె క్టర్ శ్రీనివాసులను, మల్టీ జోన్ ఇ న్స్ పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. విధి నిర్వహణల్లో నిర్లక్ష్యానికి పాల్పడ్డారని అంటూ SI ని తక్షణం సస్పెండ్ చేస్తూ ఇన్స్పెక్టర్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణపేట జిల్లాలోని ఉట్కూరు మండలంలో చెన్నపొర్ల గ్రామంలో గువ్వల సంజీవ్ అనే వ్యక్తిని దాయాదులు భూ వివాదం కారణంగా దారుణంగా కొట్టి చంపిన విషయం శ్రోతలకు తెలుసు. ముఖ్యమంత్రి ఈ సంఘటన పట్ల స్పందించి దర్యాప్తు జరపవలసిందిగా పోలీస్ డైరెక్టర్ జనరల్ ను ఆదేశించారు. ఈ సంఘటన జరగకుండా నివారించడంలో పోలీసులు నిర్లక్ష్యం పాటించారని అంటూ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి సబ్ ఇన్స్పెక్టర్ను సస్పెండ్ చేసింది. దాయాదుల మధ్య జరిగిన ఘర్షణపై బాధిత కుటుంబం , స్థానికులు 100కు సమాచార మిచ్చినా ఎస్సై శ్రీనివాసులు స్పందించలేదని.. ఫలితంగా సంజీవ్ మృతి చెందాడని ఆరోపిస్తున్నారు.

పిటిసి, మహబూబ్ నగర్

**BREAK**

**COAL REVIEW:** కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు . మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో జరిపిన

సమావేశంలో భూమి లీజింగ్ విధానంలో సవరణలు, కోల్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటుతో సహా బొగ్గు రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

NSD

**KOMATI REDDY:** భారత రాష్ట్ర సమితి పార్టీ త్వరలో బిజెపిలో విలీనం అవుతుందని రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . ఈరోజు హైదరాబాద్లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తన ఫామ్ హౌస్ కె పరిమితమయ్యారని బిఆర్ఎస్ పార్టీ శకం ముగిసిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్ట్ , మిషన్ భగీరథ ప్రాజెక్టులలో భారీగా అవినీతికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. విద్యారంగాన్ని కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు.

పిఎన్

**ADMIT CARDS**: ఈ నెల 18న జరిగే యూజీసీ నెట్-2024 అడ్మిట్ కార్డులను ఎన్టీఏ విడుదల చేసింది. ugcnet.nta.ac.in వెబ్ సైట్ నుంచి అడ్మిట్ కార్డులు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించింది. కాగా , అడ్మిట్ కార్డులకు సంబంధించి ఏదైనా సమస్య ఎదురైతే 011-40759000 సంప్రదించాలని అధికారులు సూచించారు.

NSD

**FAKE GOVT. WEBSITE**: **సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖకు చెందినట్లుగా చెప్తున్న ఒక నకిలీ వెబ్సైట్ను ప్రభుత్వం గుర్తించింది . ఈ వెబ్సైట్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నామని నాస్ రిఫండ్ డబల్ రిజిస్ట్రేషన్ ఫీజుగా 450 రూపాయలు చెల్లించాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ వెబ్సైట్కు ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం లేదని పత్రిక సమాచార కార్యాలయానికి చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం తెలియజే సింది.** కేంద్ర సామాజిక

న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ socialjustice.gov.in అనే వెబ్సైట్ ద్వారా పనిచేస్తుందని పిఐబి స్పష్టం చేసింది.

NSD

**SANGAREDDY:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఈనెల 20న నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈనెల 20వ తేదీన మాత్రలు వేసుకొని వారు 27న వేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ, కెజిబివి వసతి గృహాలోని విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

పిటిసి, సంగారెడ్డి

**WANAPARTHY:** దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. స్థానిక వికలాంగుల పునరావాస కేంద్రంలో "బ్రింగ్ ఏ స్మైల్" ఫౌండేషన్ తరపున 26 మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వనపర్తి జిల్లాలో ఏడు వికలాంగుల పునరావాస కేంద్రాలు (నైబర్ హుడ్ సెంటర్లు) సేవలు అందిస్తున్నాయని , ఈ కేంద్రాలను బలోపేతం చేస్తామన్నారు.

పిటిసి, వనపర్తి

**TUMMALA:** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ , మార్కెటింగ్, కోఆపరేటివ్ సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు

అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని అధికారులు తెలియజేసారు. గతంలో ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన హామీ మేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా , లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు.

పిఎన్

**ADMIT CARDS**: The National Testing Agency (NTA) has released admit cards for the University Grants Commission (UGC)–NET 2004 exam scheduled for June 18. The exam, crucial for candidates aspiring for the Junior Research Fellowship, Assistant Professor Positions, or admission to PhD programmes, will be conducted in OMR mode across 83 subjects. Candidates can download their admit cards from the official website **https://ugcnet.nta.ac.in/** — using their application number and date of birth. NSD---6

**GRADUATION**: Chief of the Air Staff, Air Chief Marshal VR Chaudhari today called upon the newly commissioned flying officers in the Air Force to adapt to new technologies especially in cyber sector and effectively use the expertise to win wars. Addressing them after the Combined Graduation Parade at the Air Force Academy, Dundigal near Hyderabad, the Chief of Air Staff said the modern warfare is no longer physical and it became a dynamic one, where cyber technology play crucial role. The Chief of the Air Staff has presented wings and President's Commission to about 200 flight cadets of flying and ground duty branches, who completed the pre-commissioned training. Nine officers each from Indian Navy and Indian Coast Guards besides one officer from friendly countries also have completed the training at the academy. Earlier, the Chief of the Air Staff has reviewed the Combined Graduation Parade. MSL---12

**HM-HIGH LEVEL MEETING**: Union Home Minister Amit Shah will chair a High Level meeting tomorrow morning to review security situation in Jammu and Kashmir and preparedness for Amarnath Yatra. Yesterday, Shah reviewed Jammu and Kashmir security situation in a meeting with senior officers of Ministry of Home Affairs in New Delhi. During the meeting, he directed to convene the high level meeting tomorrow. The Union Home Affairs Ministry said that Lieutenant Governor Manoj Sinha, National Security Advisor Ajit Doval, Union Home Secretary, senior officers from Army, Police, J&K administration and Home Ministry will attend the meeting. NSD---9

**PM-RETURN**: Prime Minister Narendra Modi has returned to New Delhi this morning after concluding his day-long visit to Italy. In a social media post, the